భక్తిశ్రద్ధలతో ఈద్..

రంజాన్ పండుగను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో, దర్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మతసామరస్యంతో ముస్లింలతో పాటు ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సేమియా, మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


పాల్వంచ: నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా


సుజాతనగర్: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు (ఇన్‌సెట్) ఖురాన్ పఠనం చేస్తున్న మతపెద్ద


ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు


ఇల్లెందు: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే హరిప్రియ


కొత్తగూడెంటౌన్: బోడగుట్ట వద్ద ఉన్న నమాజ్ చేస్తున్న ముస్లింలు


చుంచుపల్లి: సేమియా పంపిణీ..


జూలూరుపాడులో..


కొత్తగూడెంరూరల్: జీఎస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ


పాల్వంచరూరల్: కిన్నెరసాని మసీద్‌లో..


టేకులపల్లి: బేతంపూడి దర్గా వద్ద..

క్లుప్తంగా

కిన్నెరసానిలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి


డీర్‌పార్కు వద్ద నీరజ, కుటుంబసభ్యులు

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిని శనివారం కొత్తగూడెం కోర్టు అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. డీర్ పార్కులోని దుప్పులను, ప్రాజెక్టుపైనుంచి జలాశయాన్ని వీక్షించారు. అనంతరం బోటు షికారు చేశారు.

ఆర్టీసీ కండక్టర్లకు శిక్షణ

చుంచుపల్లి: కొత్తగూడెం డిపోలో శనివారం రెండోరోజు ట్యాక్ట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మంది కండక్టర్లకు డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరావు శిక్షణ ఇచ్చారు. ప్రతీ కండక్టరు కష్ట మైనా కానీ విధులపై ఇష్టంతో పని చేయాలన్నారు. ప్రయాణికులతో కండక్టర్లు ఎలా వ్యవహరించాలో వివరించారు. డిపో సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల రక్షణే లక్ష్యం


సీఐ కరుణాకర్

ఇల్లెందు: శాంతి భద్రతల పరిరక్షణే తన లక్ష్యమని, పట్టణ ప్రజలు, రాజకీయ పక్షాలు, వ్యాపారులు, ఉద్యోగులు సహకరించాలని సీఐ టి.కరుణాకర్ కోరారు. శనివారం సీఐగా బాధ్యతలు స్వీకరించి ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలీస్‌స్టేషన్‌లతో పాటు సబ్ డివిజన్‌లోని గుండాల స్టేషన్‌లో పని చేసిన అనుభవం ఉందన్నారు. పట్టణంలో రౌడీయిజం, ట్రాఫిక్ నియంత్రణపై నజర్ పెడుతానన్నారు. పట్టణంలో రోడ్డు మీద ఇష్టారాజ్యంగా చిరు వ్యాపారులు వ్యాపారం సాగించినా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా పార్కింగ్ చేసినా చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఎస్సై, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న అరుణకుమారి

ఇల్లెందు/ఇల్లెందురూరల్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ అరుణకుమారి సూచించారు. మండలంలోని సుదిమళ్ల గిరిజన గురుకుల పాఠశాలలో బేసిక్ ఇంగ్లిష్, సైన్స్ ప్రయోగాలు, డ్రోన్ తయారీ, జీవిత నైపుణ్యాలకు సంబంధించిన అంశాలపై పదిహేను రోజులపాటు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు శాలిని, లత, జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

'వాయిస్ ఫర్‌గర్ల్స్' ప్రారంభం


మాట్లాడుతున్న స్వర్ణలత

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి రామవరంలోని ఏకలవ్య పాఠశాలలో శనివారం వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ స్వర్ణలత ప్రారంభించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, వారి హక్కులు, వారి అభిప్రాయాలు వంటి అంశాలపై క్యాంపులో అవగాహన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సత్యనారాయణ, టేకులపల్లి ప్రిన్సిపాల్ భద్రయ్య పాల్గొన్నారు.

డీవైసీఎస్సీ వద్ద చర్చించిన అంశాలు అమలుచేయాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డీవైసీఎస్సీ వద్ద చర్చించిన అంశాలను అమలు చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈసందర్భంగా శనివారం సింగరేణి ఎస్.బలరాంకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావుతో పాటు నాయకులు బి.మధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

టేకులపల్లి: టేకులపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న మూడ్ సుజాత ఆత్మహత్యాయత్నానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి టేకులపల్లి మండల అధ్యక్షుడు మూడ్ హుస్సేన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆమె భర్తతో పాటు ఐసీడీఎస్ అధికారుల వేధింపులతోనే సుజాత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆయన పేర్కొన్నారు.

బీటీ రోడ్డుకు నిధులు మంజూరు


కేసుపల్లి గ్రామ సమీపంలో వాగును పరిశీలిస్తున్న పీఆర్, ఇంజనీరింగ్ అధికారులు

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు నుంచి వయా రాజారావుపేట, ఏన్కూరు మండలం బురదరాఘవపురం మధ్య బీటీ రోడ్డు మంజూరైనట్లు పీఆర్ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు తెలిపారు. రహదారి సౌకర్యంలేని తండాలకు కనెక్టవిటీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడంతో శుక్రవారం కొత్తగూడెం పీఆర్ డీఈ సత్యనారాయణ, ఏఈ నాగేంద్రలు పాపకొల్లు–బురదరాఘవపురం మధ్య రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఎస్టీ స్పెషల్ డెవలెప్‌మెంటు ఫండ్ కింద రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రూ.9.75 కోట్లతో అంచనాతో 13 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్, బాదావత్ లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాజు

పాల్వంచ: పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కోర్టు అనుమతి పొంది వెంటనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్, రాష్ట్ర నాయకులు ఎం.రామాచారిలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆశ్రమ గిరిజన బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. అంతర్ జిల్లా బదిలీలు చేపట్టాలని, మిగిలిన ఖాళీల్లో టీఆర్‌టీతో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి లేకపోవడంతో అనేక సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. పెండింగ్ పీఆర్‌సీ, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, నూతన వేతన సవరణ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు బి.ప్రసాదరావు, కె.మాధవ రెడ్డి, జె.రాంబాబు, కృష్ణబాబు, బాలు, సరియా, గంగరాజు, ఉమాదేవి, రాంచంద్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఆర్టిజన్లను చిన్నచూపు చూస్తే సహించం..


మాట్లాడుతున్న కృష్ణారావు

పాల్వంచ: కొన్ని కార్మిక సంఘాలు ఆర్టిజన్లపై చిన్నచూపు చూస్తు, అవహేళనగా స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని ఇలాంటి వాటిని సహించేది లేదని తెలంగాణా విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జెన్‌కో హెచ్ 82 అధ్యక్ష కార్యదర్శులు ఉండేటి జయరాజు, ఆవుల కృష్ణారెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్టిజన్ల సమస్యలపై చిత్తశుద్ధితో కార్మిక సంఘాలు పనిచేయాలే తప్పా వారిని కించపరిచే విధంగా వ్యవహరిస్తే తగిన మూల్యం వహించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిజన్లకు ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, స్టాండింగ్ ఆర్డర్స్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు, రామకృష్ణ, శ్రీకాంత్, నవీన్, జామ్లా నాయక్, అనిల్, సాంబశివరావు, మురళీ, కిరణ్, పాషా, శ్రీనివాస్, మురళీ, నారాయణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ అడుగుజాడల్లో నడవాలి


సింగరేణి(కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు


జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): దోపిడీ రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు లెనిన్ అని ఆయన అడుగుజాడల్లో నేటి యువత అడుగులు వేయాలని పీఐ నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు దమ్మాలపాటి శేషయ్యలు అన్నారు. ప్రపంచ కమ్యూనిస్ట్ యోధుడు లెనిన్ జయంతి వేడుకలు శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా, ముస్లిం మైనార్టీ నాయకులు నయీం ఖురేషి, భూక్య దస్రు, జక్కుల రాములు, మాచర్ల శ్రీనివాస్, బోయినవిజయ్‌కుమార్, కాటూరి రాము, లింగేష్, రజనీకుమార్, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: సీపీఎం ఆధ్వర్యంలో లెనిన్ జయంతిని వెంగన్నపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, నాయకులు లెనిన్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు గార్లపాటి వెంకటి, జయరాజు, రమేష్, పనస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీవీకే-5 షాఫ్ట్ గనిని సందర్శించిన వైద్యులు


గనిని సందర్శించిన వైద్యులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే-5షాఫ్ట్ గనిని సింగరేణి ఆస్పత్రి వైద్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ పాలడగు శ్రీనివాస్ వారిని గనిలోని పని ప్రదేశాలను, సీఎమ్మార్, ఎల్ హెచ్‌డీ ప్రదేశాలను చూపించారు. గనిలోని గులాయిల్లో పనిచేసే కార్మికులతో డాక్టర్లు ముచ్చటించారు. అనంతరం వారు పని స్థలంలో, ప్రయాణ సమయంలో, ఇంటి వాతావరణంలో తీసుకోవాల్సిన జాగ్రతలను, ఆహార నియమాలను కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృంద సభ్యులు రేష్మ, దివ్య శ్రీ, వినూత్న, సువర్ణరేఖ, సీనియర్ పీఓ శ్రీనివాస్, పీవీకె వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్, అసిస్టెంట్ మేనేజర్ సాగర్, టీబీజీకెఎస్ నాయకులు కూసన వీరభద్రయ్య, పిట్ సెక్రటరీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న రామ్మూర్తి నాయక్

జూలూరుపాడు: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాలతోపాటు ఎస్సెస్సీ పేపర్ లీకేజీకి కారణమైన వ్యక్తులను కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జూలూరుపాడులో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే నిరుద్యోగుల నిరసన ర్యాలీకి నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మాళోత్ మంగీలాల్ నాయక్, నున్నా కృష్ణయ్య, చిలుకూరి కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కిషన్ నాయక్, బానోత్ నవీన్ రాథోడ్, గుగులోత్ మోహన్, మంగూ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల దీక్ష

పాల్వంచరూరల్: ఐకేపీ వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఓఏల దీక్షలు ఆరోరోజు శనివారం కొనసాగాయి. ప్రభుత్వం వీఓఏలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా విపరీతమైన పనిభారాన్ని పెంచిందన్నారు. పలువురు నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి డిమాండ్‌చేశారు. వీఓఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.అనురాధ, ఎస్.రమేష్, రమాదేవి, ఉమా, కృష్ణవేణి, పద్మ, రాజ్యలక్ష్మి, సుజాత, రోజాకుమారి, జయ, సుమలత, మీనా, మహేశ్వరీ, రమణ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్‌కు నివాళి


వెంకటేశ్ పిల్లలతో ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి: విద్యుత్ స్తంభం ఎక్కించడంతో తీవ్ర గాయాలపాలై మృత్యువుతో పోరాడి శుక్రవారం రాత్రి మృతి చెందిన మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేశ్ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ పరామర్శించారు. మృతదేహానికి పోస్టుమార్టం, స్వగ్రామానికి మృతదేహం త్వరితగతిన తరలింపునకు ఎమ్మెల్యే తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం మృతుడి ఇద్దరు చిన్నారులను దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. తక్షణ సాయంగా రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాధ, మండలాధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు, ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, నాయకులు చీమల సత్యనారాయణ, రామ, కిషన్, బర్మావత్ శివకృష్ణ, నరేష్, ఇస్లావత్ బాలు, రవీందర్, రవి, వాలు, లచ్చు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: టేకులపల్లి మండలం మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్ మృతికి మండలంలోని పంచాయతీ వర్కర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నివాళులర్పించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛంద సేవలో 'వాసవి' ముందంజ


నూతన కమిటీని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

పాల్వంచరూరల్/ పాల్వంచ: స్వచ్ఛంద సేవా కార్యాక్రమాల్లో వాసవీ, వనితా క్లబ్‌ల కృషి ఎనలేనిదని జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక సాయిసదన్ ఫంక్షన్ హాల్‌లో వాసవీ క్లబ్, వనితా వాసవీ క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్, వనితా వాసవీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా జూలూరి మల్లేష్, గూడెపు శ్రీనివాస్, జూలూరి మణి, పసుమర్తి నిర్మల, కొత్తగుండ్ల తేజలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దోసపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... క్లబ్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం, సంక్షేమ కార్యాక్రమాలు చేయడం అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాశ్, తాటికొండ సురేష్, దారా మల్లికార్జునరావు, పల్లపోతు సాయి, పెండ్యాల రోజా లక్ష్మీ, దారా నరసింహారావు, శ్రీలక్ష్మీ, శైలజ, భార్గవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం


ఇల్లెందురూరల్: జెండా ఎగురవేస్తున్న ప్రజాపంథా నాయకులు

పాల్వంచరూరల్: మండలపరిధిలోని రెడ్డిగూడెంలో శనివారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సబ్‌డివిజన్ నాయకులు వీరమల్ల మల్లయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భద్రాచలం కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడగా మల్లయ్య, వేర్పుల చేరాలు, కలింగారెడ్డి, సోమ వినోదలు పాల్గొన్నారు.

టేకులపల్లి: మండల కేంద్రంలోని కాచనపల్లి అమర వీరుల స్థూపం వద్ద సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ వేడుకల్లో పార్టీ మండల కార్యదర్శి బాణోతు ఊక్లా నాయక్ ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య హర్ష, నోముల భానుచందర్, తోటకూరి సతీష్‌కుమార్, చాంప్లా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను న్యూడెమోక్రసీ, ప్రజాపంథా నాయకులు శనివారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎర్రజెండాను ఆయా పార్టీల నాయకులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: రెడ్డిగూడెంలో..


టేకులపల్లిలో..